# ప్రతి ఒక్కరూ సేవా స్ఫూర్తిని ప్రసాదించాలి

**• టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 24:** సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా స్ఫూర్తిని కొనసాగించాలని తొర్రూరు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. 10వ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్ జన్మదినం సందర్భంగా శుక్రవారం తొర్రూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఝాన్సీ రెడ్డి కేక్ కట్ చేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని వాటర్ ట్యాంక్ వద్ద మున్సిపాలిటీ కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి కార్మికులకు చికెన్ తో కూడిన భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదానాన్ని తొర్రూరు చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని, సేవా కార్యక్రమాలు నిర్వహించి పుట్టినరోజు ప్రత్యేకతను చాటుకోవాలన్నారు. చికెన్ తో కూడిన భోజనాన్ని అందించడం మానవత్వం, దైవత్వమని అన్నారు. అన్నదానం సాటి మనిషి కడుపు నింపుతుందని, మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన కౌన్సిలర్ ముద్ధసాని సురేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తూర్పాటి రవి, పేర్ల జంపన్న, మాడుగుల భవానీలత, కర్నే నాగరాజు, మణిరాజ్, కాంగ్రెస్ పార్టీ యూత్ పట్టణ అధ్యక్షుడు బి.మహేష్ యాదవ్, 10 వార్డు యూత్ నాయకులు అల్లం జంప, ముద్దసాని క్రాంతి, గుండాల ప్రణీత్, తోట శ్రీకాంత్, మలిశెట్టి సాయి, రావుల మహేష్, మనోజ్, రావుల రవి, తల్లూరి ప్రవీణ్, గణేష్, మున్సిపాలిటీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి తీరనిలోటు

**తొర్రూర్ ఆర్టీసీ జేపీసీ చైర్మన్ జిలుకర యాదగిరి**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 24:** ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆర్టీసీ కార్మిక ఉద్యమానికి మృతి తీరని లోటు అని తొర్రూరు ఆర్టీసీ జేఏసీ చైర్మన్ జిలుకర యాదగిరి తెలిపారు. ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో మూడో రోజు సమ్మెలో భాగంగా శుక్రవారం ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతికి సంతాపంగా ఆర్టీసీ డిపో నుంచి గాంధీ సెంటర్ వరకు కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా జేపీసీ చైర్మన్ యాదగిరి మాట్లాడుతూ.... శంకర్ గౌడ్ ఆత్మ బలిదానం కార్మిక లోకాన్ని తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. ఆర్టీసీ కార్మిక సోదరుడు శంకర్ గౌడ్ సంస్థను కాపాడేందుకు, కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేశాడని కొనియాడారు. హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలి తప్ప, ఇలాంటి ఆత్మబలిదానాలకు ఎవరూ ఒడిగట్టవద్దని హృదయపూర్వకంగా మనవి చేశారు. ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని, ఇతర అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం చెప్పి నెరవేర్చకపోవడం వల్లే కార్మికులకు ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన ఆవేదనను పరిగణలోకి తీసుకొని, ప్రభుత్వం తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించాలని, కార్మికుల్లో విశ్వాసం కల్పించాలని డిమాండ్ చేశారు. శంకర్ గౌడ్ అమరుడైన రోజును 'అపాయింటెడ్ డే'గా ప్రకటించి, ఆయన త్యాగానికి తగిన గౌరవం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ జి. రమేష్, కోశాధికారి రవీందర్, సలహాదారులు మల్లికార్జున్, ఆర్ఎస్ కుమార్, జి. యాకయ్య, బికే స్వామి, జి వెంకన్న, ఎంకే రావు, ఏవీఎం చారి, ఎండి షాబుద్దీన్, ఎమ్మెస్ బాబు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# వాసవి మాత జయంతిని ప్రభుత్వమే నిర్వహించడం చారిత్రాత్మకం

**• తొర్రూరులో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్యవైశ్యుల పాలభిషేకం**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 24:** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, అహింసా మూర్తి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు జీవో విడుదల చేయడం పట్ల ఆర్యవైశ్య సమాజం హర్షం వ్యక్తం చేస్తోంది. శుక్రవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రొద్దుటూరు గౌరీ శంకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల చిరకాల ఆకాంక్షను గుర్తించి, వాసవి మాత జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం అభినందనీయమని కొనియాడారు. గతంలోనే ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం, నేడు జయంతి ఉత్సవాలకు జీవో విడుదల చేయడం ద్వారా సామాజిక వర్గ గౌరవాన్ని ఇనుమడింపజేసిందని ఆయన పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల పట్ల సానుకూల దృక్పథంతో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల నాయకులు, వాసవి క్లబ్ ప్రతినిధులు బిజ్జల అనిల్ కుమార్, తదితరులు పాల్గొని, ప్రభుత్వ నిర్ణయానికి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్యవైశ్యులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థపై పవన్ కళ్యాణ్ శాశ్వత ముద్ర

**• గ్రామస్వరాజ్యం దిశగా అడుగులు • జనసేన గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), ఏప్రిల్24:** గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలన్న మహాత్మా గాంధీ కలను నిజం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని జనసేన గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి కొనియాడారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా పంచాయతీ రాజ్ అధికారి (డిపిఓ), నీతినిజాయితీ గల అధికారిగా పేరున్న నాగ సాయి కుమార్ను ఆయన కార్యాలయంలో ఆళ్ళ హరి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ...గతంలో నిర్వీర్యమైన పంచాయతీ రాజ్ వ్యవస్థకు పవన్ కళ్యాణ్ కొత్త ఊపిరి పోశారని పేర్కొన్నారు. పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన పాలనను అందిస్తూ శాఖ గౌరవాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లారని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఈ 22 నెలల కాలంలో అద్భుతమైన ప్రగతి నమోదైందని వివరించారు. పవన్ కళ్యాణ్ సారథ్యంలో జరిగిన అభివృద్ధిని ఆళ్ళ హరి ఈ విధంగా వివరించారు: **నిధుల వరద:** సుమారు రూ. 6వేల కోట్ల నిధులతో పంచాయతీల అభివృద్ధి. **సీసీ రోడ్లు:** రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 3వేల కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్ల నిర్మాణం. **వినూత్న కార్యక్రమాలు:** గ్రామ సభలు, 'పల్లె పండుగ', 'అడవితల్లి బాట' వంటి కార్యక్రమాల ద్వారా పల్లెల రూపురేఖలు మార్పు. **పారదర్శకత:** శాఖలో ఎక్కడా అవినీతికి తావులేకుండా 10వేల మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అని కొనియాడారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని అడవి బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ఆయనకే దక్కుతుంది ఆళ్ళ హరి హర్షం వ్యక్తం చేశారు. సన్మానం స్వీకరించిన జిల్లా పంచాయతీ రాజ్ అధికారి సాయి కుమార్ మాట్లాడుతూ...పవన్ కళ్యాణ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం అయ్యాయని, అధికారులు కూడా ఎంతో ఉత్సాహంతో పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు గోపు సాంబశివరావు, జనసేన డివిజన్ అధ్యక్షులు కదిరి సంజీవ్, కోటంశెట్టి బాలు, నందూరి స్వామి, స్టూడియో బాలాజీ, జక్కా రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి పోలీస్ సారథిగా బి.సుమతి

**• ఐపీఎస్ వర్గాల్లో భారీ మార్పులు • కీలక పోస్టుల్లో మహిళా అధికారులు**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), ఏప్రిల్24:** రాష్ట్ర పోలీస్ యంత్రాంగంలో ప్రభుత్వం భారీ ప్రక్షాళన చేపట్టింది. పరిపాలనలో వేగం పెంచడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో భాగంగా మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్‌గా బి.సుమతిని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. **ఎస్ఐబి నుంచి కమిషనరేట్ వరకు:** ప్రస్తుతం స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) ఐజీగా బాధ్యతలు నిర్వహిస్తున్న బి.సుమతిని మల్కాజ్‌గిరి కమిషనరేట్‌కు బదిలీ చేశారు. 2006 బ్యాచ్‌కు చెందిన ఈమె గతంలో అనేక కీలక విభాగాల్లో పనిచేసి సమర్థవంతమైన అధికారిణిగా పేరు తెచ్చుకున్నారు. మే 1వ తేదీన ఆమె నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇప్పటివరకు మల్కాజ్‌గిరి సీపీగా ఉన్న అవినాష్ మహంతిని బదిలీ చేసి ఆయనకు డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డిసిఎ) డైరెక్టర్ జనరల్‌గా, ఏసీబీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. **కీలక నియామకాలు ఇవే:** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ భారీ బదిలీల్లో మరికొన్ని ముఖ్యమైన మార్పులు చోటుచేసుకున్నాయి. **హోం శాఖలో మహిళా ముద్ర:** హోం శాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ అధికారిణి శిఖా గోయల్‌ను నియమించడం విశేషం. **ఫ్యూచర్ సిటీకి కొత్త బాస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా భావిస్తున్న 'ఫ్యూచర్ సిటీ' తొలి పోలీస్ కమిషనర్‌గా తరుణ్ జోషి నియమితులయ్యారు. **ఏసీబీ బాధ్యతలు:** అవినాష్ మహంతికి ఏసీబీ అదనపు బాధ్యతలు అప్పగించగా, దేవేంద్ర సింగ్ చౌహాన్‌ను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా పంపారు. **మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి?** మల్కాజ్‌గిరి వంటి అత్యంత రద్దీ మరియు జనాభా కలిగిన కమిషనరేట్‌కు మహిళా అధికారిని సీపీగా నియమించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా నగర శివార్లలో పెరుగుతున్న నేరాలు, మహిళల రక్షణ మరియు ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో సుమతి అనుభవం అక్కడి ప్రజలకు మేలు చేకూరుస్తుందని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి.

# నివాస ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ వద్దు



**• హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్ రగడ • నిర్ణయం పునఃపరిశీలించకుంటే పోరాటం ఉధృతం • పీవీ సేవా సమితి, అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భారీ నిరసన**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), ఏప్రిల్24:** హుజూరాబాద్ పట్టణ పరిసర ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయం ఇప్పుడు తీవ్ర ఉత్కంఠకు దారితీస్తోంది. జనావాసాల మధ్య చెత్త శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ పీవీ సేవా సమితి, అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ నిరసన దీక్ష చేపట్టారు. ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ స్థలం వద్ద బైఠాయించిన నిరసనకారులు అధికారుల వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పీవీ సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ..పట్టణ విస్తరణ జరుగుతున్న క్రమంలో నివాస గృహాలకు సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం అవివేకమని మండిపడ్డారు. దీనివల్ల వెలువడే దుర్వాసన, విషవాయువుల వల్ల స్థానికులు నరకయాతన అనుభవించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. **ఆరోగ్యం వర్సెస్ అభివృద్ధి:** ప్రజల ఆరోగ్యం కంటే ప్రాజెక్టుల అమలు ముఖ్యం కాదు అని ఈ సందర్భంగా అలయన్స్ క్లబ్ సభ్యులు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ వల్ల తలెత్తే సమస్యలను వారు ఈ విధంగా ఏకరువు పెట్టారు: **వ్యాధుల భయం:** గాలి, నీరు కలుషితం కావడం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ, చర్మ సంబంధిత వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. **భూగర్భ జలాల కాలుష్యం:** చెత్త నిల్వల నుండి వెలువడే వ్యర్థ రసాయనాలు భూమి లోకి ఇంకి తాగునీరు విషతుల్యం అవుతుందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. **జనావాసాల దూరం:** డంపింగ్ యార్డ్‌ను వెంటనే జనావాసాలకు కనీసం 10 కిలోమీటర్ల దూరంలోకి తరలించాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేనిపక్షంలో పట్టణ ప్రజలందరినీ ఏకం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అభివృద్ధి పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని వారు హితవు పలికారు. పీవీ సేవా సమితి బాధ్యులు, అలయన్స్ క్లబ్ ప్రతినిధులు, పర్యావరణ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హుజూరాబాద్ పట్టణ వాసులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం



**తొలి అక్షరం/మేడిపల్లి/ ఏప్రిల్ 24:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని ఘట్కేసర్ మాజీ జెడ్పీటీసీ, బోడుప్పల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు. చెంగిచెర్ల బస్సు డిపో వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని కానీ అధికారంలోకి రాగానే వాటిని తుంగలో తొక్కిందని అన్నారు. ఆర్టీసీ కార్మికులను సైతం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని వారికి అన్ని రకాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు కార్మికులను గాలికి వదిలేశారని విమర్శించారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శంకర్ గౌడ్ అనే డ్రైవర్ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల డిమాండ్లను పరిష్కరించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ లక్ష్మి రవి గౌడ్, ఆర్టీసీ జేఏసీ చైర్మన్ నరసింహ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్..

**● గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 24:** కేసముద్రం మండలంలో ఉప్పరపల్లి గ్రామానికి చెందిన తండ జనార్దన్ – సుజాత కొడుకు,ఉప్పరపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,వార్డ్ సభ్యులు తండ సంపత్ గౌడ్ సోదరుడు బి ఎస్ ఫ్ జవాన్ తండ యాకంబ్రం వివాహం వెన్నెలతో జరగగా రిసెప్షన్ వేడుకకు ఇట్టి రిసెప్షన్ వేడుకకు ముఖ్య అతిధిగా హాజరైన డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ డా,,.ఉమా మురళీ నాయక్, చిలువేరు సమ్మిగౌడ్ సహా పలువురు ప్రముఖులు హాజరు అయ్యి నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు బహుకరించి, నిండు నూరేళ్లు సుఖ, సంతోషాలతో, పిల్లా పాపలతో ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీస్సులు ఇచ్చారు.. వివాహ వేడుక సందర్భంగా తోటి స్నేహితులు తెచ్చిన కేక్ నీ మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ ఉమా మురళీ నాయక్ గారి చేతుల మీదుగా గా కట్ చేసి నూతన వధూవరులకు తినిపించారు.పిలవగానే తన తమ్ముడి వివాహ వేడుకడు విచ్చేసి ఆశీస్సులు పంచిన డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ గారికి,గౌరవ పెద్దలకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తండ సంపత్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు వెంట కాంగ్రెస్ నాయకులు సమ్మిగౌడ్ చిలువేరు,మెట్టు రవి, తండా శ్రీనివాస్, అడపా రమేష్, బండారు శంకరయ్య, కోమాకుల రమేష్, బైరు రాజు, శాగంటి రాములు, పబ్బతి సారంగం, వత్సలా సాంబయ్య తదితరులు హాజరై వధూవరులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 24:** కట్టంగూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు యార్కల లక్ష్మీనారాయణ గౌడ్ నాయనమ్మ యార్కల పార్వతమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి, కట్టంగూరు మాజీ జెడ్పీటిసి సుంకర బోయిన నరసింహ యాదవ్కట్టంగూరు సర్పంచ్ ముక్కామల.శ్యామల శేఖర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చత్రపతికట్టంగూరు టౌన్ అధ్యక్షుడు చెరుకు యాదగిరి,మాజీ ఎంపిటిసి సత్తయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింగ్ దుర్గయ్య,గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్ కల్లెం నాగేశ్వరరావు,పోగుల నరేందర్, నరసింహ, నర్సింగ్ లింగయ్య, , ఏనుగు సైదులు, లక్ష్మణ్, సకినం సైదులు, లక్ష్మీకాంతం, తదితరులు నాయకులు పాల్గొన్నారు

# చేనేత హక్కుల సాధన సభ కార్యక్రమంలో పాల్గొన్న ఈడెం. రాధా శ్రీనివాస్ సర్పంచ్ వెల్లంకి



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 24:** చౌటుప్పల్ శ్రీ పద్మ వంశీ ఫంక్షన్ హాల్ లో చేనేత హక్కుల సాధన సభలో మాజీ ఎమ్మెల్సీ ఎల్ రమణ, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఇరావత్రి అనిల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ ఎమ్మెల్సీ చెరిపెల్లి సీతారాములు, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఛైర్మెన్ టి. చిరంజీవులు, జెడ్పీటిసి కర్నాటి వెంకటేషం, శ్రీరాములు, ఎర్రమాద వెంకన్న, మాజీ ఆప్కో డైరెక్టర్లు, ఉద్యమ సంస్థల/వేదికల నాయకులు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, పద్మశాలి/చేనేత సంఘాల నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు మరియు చేనేత కళాకారులు, ప్రముఖులు పాల్గొని ముందుగా తెలంగాణ ఫ్రీడమ్ ఫైటర్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులు అర్పించి, చేనేత కార్మికుల ఐక్యత హక్కుల గురించి ప్రస్తావించడం జరిగింది, ఈ సభకు ఇడెం స్వరూప స్మారక సేవాసంస్థ అధ్యక్షులు ఇడెం శ్రీనివాస్ వెల్లంకి గ్రామ సర్పంచ్ ఇడెం రాధ పాల్గొని మాజీ ఎమ్మెల్సీ ఎల్. రమణను మాజీ ఐఏఎస్ ఆఫీసర్ టీ చిరంజీవులును సంఘం పెద్దలను సన్మానించినారు. అనంతరం మాట్లాడుతూ చేనేత కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తామని తెలిపినారు.

# నారాయణ పాఠశాల విద్యార్థిని సహస్ర అద్భుత ప్రతిభ

**- సర్టిఫికెట్ అందజేసిన యాజమాన్యం**

**- తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే పిల్లల ఉజ్వల భవిష్యత్తు**

**- పాఠశాల యాజమాన్యం వెల్లడి**





**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్24:** పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల ప్రోత్సాహం, క్రమశిక్షణతో కూడిన విద్యపైనే ఆధారపడి ఉంటుందని రంగారెడ్డి జిల్లా కొంగరకలన్ నారాయణ పాఠశాల యాజమాన్యం పేర్కొంది.షాద్ నగర్ పట్టణానికి చెందిన దంగు (గడ్డం) సుప్రియ-రమేష్ యాదవ్ దంపతుల కుమార్తె సహస్ర, ఇటీవల జరిగిన అడ్వాన్స్ ట్రాప్ ర్యాంక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి మొదటి ర్యాంక్ సాధించింది. సహస్ర సాధించిన ఈ అద్భుత విజయానికి గుర్తింపుగా పాఠశాల యాజమాన్యం ప్రత్యేక సత్కార కార్యక్రమాన్ని నిర్వహించింది. నారాయణ పాఠశాల ఏజీఎం మనోహర్, ప్రిన్సిపాల్ రజని విద్యార్థిని సహస్రను ఆమె తల్లిదండ్రుల సమక్షంలో శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని సహస్ర మాట్లాడుతూ.. క్రమశిక్షణతో చదువుతూ,ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నిరంతర శ్రమ చేయడం వల్లే ఈ విజయం సాధ్యమైంది అని తెలిపారు.కష్టపడితే ఎవరికైనా విజయం దక్కుతుంది అని తన ఆనందాన్ని వ్యక్తం చేసింది.అనంతరం పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ...సహస్ర విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.తమ కుమార్తె ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన నారాయణ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కుమారుడు నందీశ్వర్, పాఠశాల సిబ్బంది,ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని సహస్రను అభినందించారు.

# నార్సింగిని కదిలించిన బిజ్ నెటవర్క్ చాప్టర్ ప్రారంభం వ్యాపార ప్రపంచానికి కొత్త శకం

**స్థానిక వ్యాపారస్తులకు సువర్ణావకాశాల వేదికగా అవతరణ**

**కలిసికట్టుగా ఎదుగుదలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వ్యాపార నెట్‌వర్క్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 24:** నార్సింగి ప్రాంతం శుక్రవారం రోజు నా వ్యాపారోత్సాహంతో కళకళలాడింది. "బిజ్ నెటవర్క్" చాప్టర్ ఘనంగా ప్రారంభమై, స్థానిక వ్యాపార రంగంలో కొత్త ఉత్సాహానికి నాంది పలికింది. వేగంగా విస్తరిస్తున్న ఈ వ్యాపార వేదిక, చిన్నా పెద్దా అన్న తేడా లేకుండా ప్రతి వ్యాపారికి అవకాశాల ద్వారాలు తెరిచే శక్తివంతమైన నెట్‌వర్క్‌గా రూపుదిద్దుకుంటోంది. ప్రారంభ వేడుక అత్యంత వైభవంగా నిర్వహించబడగా, సంస్థకు చెందిన ఆరుగురు డైరెక్టర్లు హాజరై కార్యక్రమాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దారు. ఫ్రాంచైజ్ భాగస్వామి అనిల్ రెడ్డి మాట్లాడుతూ, "నార్సింగి చుట్టుపక్కల ఉన్న వ్యాపారస్తులకు ఇది అరుదైన అవకాశం. ఈ వేదిక ద్వారా పరిచయాలు పెరిగి, వ్యాపార విస్తరణకు మార్గాలు సులభమవుతాయి. ప్రతి వ్యాపారి తన ప్రతిభను నిరూపించుకునే స్థలం ఇదే," అని స్పష్టం చేశారు. ఆయన పిలుపునకు స్పందించిన అనేకమంది వ్యాపారస్తులు ఈ వేదికలో చేరేందుకు ఆసక్తి చూపడం విశేషంగా నిలిచింది.సంస్థ వ్యవస్థాపకుడు నారాయణ స్వామి తన ఉత్తేజభరితమైన ప్రసంగంతో అందరినీ ఆకట్టుకున్నారు. "వ్యాపారం అనేది ఒంటరిగా చేసే ప్రయాణం కాదు. మనం కలిసివస్తేనే శక్తి పెరుగుతుం ది. ఒకరి విజయాన్ని మరొకరు పంచుకుంటూ ముందుకు సాగితే, ఈ వేదిక దేశవ్యాప్తంగా తన ముద్ర వేస్తుంది," అని ఆయన పేర్కొన్నారు. ప్రతి సభ్యుడు మరో సభ్యుడి అభివృద్ధికి తోడ్పడాలని, అదే నిజమైన విజయం అని ఆయన స్పష్టం చేశారు.లయన్ డాక్టర్ సహాయ రఘు కూడా కార్యక్రమంలో పాల్గొని, వ్యాపారస్తుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. "లాభం మాత్రమే లక్ష్యం కాకుండా, సమాజానికి ఉపయోగపడే వ్యాపార విధానాలు అవసరం. ఇలాంటి వేదికలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, కొత్త ఆలోచనలకు దారి తీస్తాయి," అని ఆయన తెలిపారు. ఆయన ప్రసంగం హాజరైన వారిలో కొత్త స్ఫూర్తిని నింపింది.మొత్తంగా "బిజ్ నెటవర్క్" చాప్టర్ ప్రారంభం నార్సింగి ప్రాంతంలో వ్యాపార రంగానికి కొత్త దిశను చూపించింది. విస్తృతంగా హాజరైన వ్యాపారవేత్తలు ఈ వేదికను తమ అభివృద్ధికి కీలకంగా భావిస్తూ, భవిష్యత్తులో ఇది మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రారంభం నార్సింగి వ్యాపార చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలవనుందని స్పష్టమవుతోంది.

# చేనేత సహకార సంఘాల సభ్యత్వ నమోదు ప్రారంభం



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 24:** స్థానిక పట్టణ కేంద్రంలో గల చేనేత కాటన్ సహకార సంఘంలో సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాగరాజు విచ్చేసి సహకార సంఘాల సభ్యత్వాల్లో నమోదుపై జరుగుతున్న కొన్ని అవకతవకల గురించి సంఘ పెద్దలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పద్మశాలి సహకార సంఘంలోని సభ్యత్వాలు గతంలో పలుకుబడి కలిగిన పద్మశాలి నాయకులు వారి వారి సొంత సభ్యులను మాత్రమే సభ్యత్వ నమోదు ప్రక్రియలో భాగం చేసేవారని. అందువలన సాధారణ మధ్యతరగతి కి చెందిన చేనేత వృత్తిపై ఆధారపడి బ్రతుకుతున్న వారికి ఎలాంటి సభ్యత్వాలను నమోదు చేయించకపోయారని దానివల్ల అనేక మంది చేనేత కార్మికులు ఇబ్బందులకు గురయ్యారని.తాను గత కొంతకాలంగా కొన్ని సంఘాలలో జరుగుతున్నటు వంటి మోసాలను గమనించి.ఈ విషయంలో పూర్తిస్థాయిలో పద్మశాలి కులాలకు ఇకపై ఎలాంటి అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో ఒక సంకల్పంతో ఒక్కడిగానే పోరాటం చేస్తున్నానని.తనతో అందరూ సహకరించి తాను చేస్తున్న ఈ ఉద్యమానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియ అనంతరం సహకార సంఘాల యొక్క ఆస్తుల వివరాలు దానికి సంబంధించిన పూర్తి చిట్టా బయటకు తీయించి దానిలో ప్రతి పద్మశాలి సభ్యునికి వాటా ఉండేట్లుగా చేయడమే తన ముందున్న లక్ష్యమని తెలిపారు. కోట్ల రూపాయలు ఆస్తులు కలిగి ఉన్న సహకార సంఘాలు ఒక్క పూటైనా పట్టెడన్నం పద్మశాలి బిడ్డలకు పెట్టలేదని,చివరకు ఆపదలో ఉన్న ఏ ఒక్క చేనేత కుటుంబాన్ని ఏ సహకార సంఘం ఆదుకోలేదని వాపోయారు. ఇది మారాలని ఇదే విధంగా మన జాతి ఉన్నట్లయితే తొందరలోనే మన జాతిపై దీని ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. సహకార సంఘాల్లో ప్రభుత్వం నుంచి వచ్చే రాబడి మిగులుబడి అనేది ఎవరికీ తెలియకుండా ఇన్ని రోజులు గడిసిపోయాయని ఆ రోజులు పోయాయని ఇప్పటినుంచి ప్రతి పైసాకు లెక్క చెప్పే రోజులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కాటన్ సహకార సంఘం అధ్యక్షులు జెల్లా వెంకటేశం,వనం నరసింహ,పెండెం భావనాఋషి, పెండెం వేణు,దొంత నాగరాజు,గంజి అశోక్,పట్టణ కుల సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, కార్యదర్శి కైరంకొండ నాగభూషణం, తొర్ర పాండు,మహేశ్వర అశోక్, కైరంకొండ రాజేష్,ఉమాకాంతం, దొంత యాదగిరి,రాపోలు బలరాం, కృష్ణవేణి, విజయ,విజయలక్ష్మి, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు హర్షనీయం

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం**



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 24:** రామన్నపేట మండల కేంద్రంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మాజీ సీఎం కేసీఆర్ హరీష్ రావులకు హైకోర్టులో ఊరట లభించడం హర్షనీయమని కోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం తెలిపారు మాజీ సీఎం కేసీఆర్ అపర భగీరథుడిలా కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసి నిర్మించారని గుర్తు చేశారు ప్రాజెక్టు ద్వారా రైతులకు గణనీయమైన పంటల దిగుబడి సాధించారని చెప్పారు కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ సస్యశ్యామలమైందని తాగు సాగు పారిశ్రామిక అవసరాలను తీర్చడంలో కాళేశ్వరం ప్రాజెక్టు కీలకంగా మారిందని తెలియజేసినారు కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాలు మానుకొని కుంగిపోయిన మేడిగడ్డ మరమ్మత్తులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్ ఈడెం రాధా శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు పున్న వెంకటేశం ఎండి అమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం బద్దుల రమేష్ ఎస్.కె చాంద్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న నాయకులు బొడ్డు అల్లయ్య పిట్టె కృష్ణారెడ్డి జెట్టి సైదులు బొలుగుల కృష్ణ నల్ల సైదులు బొడ్డుపల్లి రాజు కోనూరు లింగస్వామి ఎండి మోసబ్ వర్కల మల్లేశం పావిరాల నరసింహ కర్రె శీను పండుగ వెంకన్న పాల్గొనడం జరిగింది

## ఎమ్మెల్యే వేములకు కృతజ్ఞతలు

**పూస బాల కిషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు**



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 24:** ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవతో ఎల్ ఓ సి చెక్కు 2,50,000/- రొండు లక్షల యాభై వేల రూపాయల చెక్కును అందజేత రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన గొర్ల సాలమ్మ గత కొద్ది రోజుల క్రితం పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారికి ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం చొరవతో జిల్లా నాయకులు పూస బాలకిషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నుండి ఎల్ ఓ సి ద్వారా రూ. 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు) విలువైన చెక్కును గొర్ల సాలమ్మ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 24:** ఉపాధి హామీ కూలీలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ చిల్ల మధురవేణి సురేష్ సూచించారు. శుక్రవారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఉపాధి హామీ పనులను గ్రామ కార్యదర్శి ఉమా శంకర్ తో కలిసి పరిశీలించారు. ఉపాధి హామీ పథకం పనుల్లో పనిచేస్తున్న కూలీలకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఓఆర్ఎస్ ప్యాకెట్లను, తాగు నీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండలో పనిచేసే సమయంలో తరచూ నీరు తాగడం, తలపై టోపీ లేక తలపాక ధరించాలని సూచించారు. అవసరమైనప్పుడు ఓ ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవడం ద్వారా నీరసం, అలసట వంటి సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉదయశ్రీ, ఏఎన్ఎం కేతమ్మ, నడిగోటి గణేష్, జోగు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి చాలా బాధాకరం

**- గర్దాస్ విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం**




**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 24:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఆర్టీసీ రక్షణ కోసం, సమస్యల సాధనకై ఆర్టిసి కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపిన రు.ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న ఆర్టిసి కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ తరుపున ఆయన పూర్తి మద్దతు తెలిపారుఅధికార దాహంతో, అబద్ధాలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టిసి రక్షణ, సమస్యల పరిష్కారాల కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఆర్టిసి కార్మికులకు అండగా నిలవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తారుఆర్టీసీ కార్మికులు ఎవరు ఆత్మహత్యలకు పాల్పడవద్దని తమ హక్కులు పోరాడి సాధించుకోవాలన్నారు. మరణించిన ఆర్టీసీ కార్మికుడు కోలా శంకర్ గౌడ్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..: కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్ నీర్నంల



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 24:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో జరిగిన గ్రామసభలో గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపినారు.గ్రామానికి నాలుగు నెలల కాలంలో ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో 10 లక్షల రూపాయలతో రెండు సిసి రోడ్లు పూర్తి చేశానని 10 లక్షల రూపాయలతో స్త్రీ శక్తి భవన నిర్మాణ పనులు జరుగుతూ ఉన్నాయని. రామన్నపేట శివారు నుంచి లక్ష్మాపురం శివారు వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించడం జరిగింది అని. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అధికారులతో పర్యవేక్షించి లబ్ధిదారులను ప్రోత్సహించి నిర్మాణ పనులు పూర్తి చేయించడం జరుగుతుంది అని.గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో ఉన్న పెద్ద ట్యాంకు మెట్లు లేకపోవడం ద్వారా తాత్కాలికంగా మెట్లు నిర్మించి గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ఆ యొక్క ట్యాంకును శుభ్రం చేయించి బ్లీచింగ్ వేయించడం జరిగింది అని ప్రతివారం గ్రామంలో ఉన్న రెండు పెద్ద వాటర్ ట్యాంకులను క్లీన్ చేయించి బ్లీచింగ్ వేయించడం జరుగుతుంది అని. గ్రామంలో ఉన్న ప్రతి కరెంటు పోలుకు తప్పకుండా స్ట్రీట్ లైట్ ఉండాలని గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయించడం జరిగింది అని. ప్రతిరోజు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేయించి గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుంది అని గ్రామంలో ఉన్న ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్ల సహకారంతో గ్రామంలో వివిధ రకాల హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరిగింది అని వారికి సంబంధించిన వివిధ రకాల పోషకాల గురించి వివరించడం జరిగింది అని. ప్రతిరోజు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉన్న మోరియలను పరిశీలించి ఓపెన్ మోరిలను పరిశీలించి గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో వాటిని క్లీన్ చేయించి బ్లీచింగ్ వేయించడం జరిగింది అని. గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి ప్రతిరోజు మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతుంది అని. వేసవి కాలంలో పశువుల కోసం మూగజీవాల కోసం నీటి ట్యాంకులు నిర్మిస్తానని. గ్రామంలో దోమల సమస్య ఎక్కువగా ఉండడం ద్వారా అధునాతనమైన సాంకేతిక టెక్నాలజీ కలిగిన ఫ్రాగ్ మిషన్ కొనుగోలు చేసి గ్రామంలో దోమల మందు పిచికారి చేయించడం జరిగింది అని స్థానిక వడ్ల మార్కెట్లో రైతులకు ఇబ్బంది కలగకుండా వాటర్ సౌకర్యం కల్పించడం జరుగుతుంది అని నూతన కాంటాలు కొనుగోలు చేయడం జరిగిందని. ప్రతిరోజు స్థానిక డాక్టర్ సహకారంతో గ్రామంలో ఉన్న వృద్ధులకు పెద్దలకు చిన్న పిల్లలకు మహిళలకు కావలసిన ట్రీట్మెంట్ అందించడం జరుగుతుంది అని గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల యొక్క సంఖ్యను పెంచడానికి ప్రయత్నం చేస్తానని తెలపడం జరిగింది. గ్రామంలో ఉన్న నర్సరీ ద్వారా ప్రతి ఇంటికో చెట్టు పంపిణీ కార్యక్రమం చేయించడం జరిగింది అనిరానున్న రోజుల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో గ్రామాన్ని మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ మిరియాల. లక్ష్మి ఉప సర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్ వార్డు నెంబర్లు చినపాక రమేష్ శానకొండ. రవళి వీఆర్ఏ చల్ల. ముత్యాలు పల్లెర్ల. రవీందర్ రెడ్డి ఆవుల లక్ష్మీనారాయణ ఏ బూసి. బిక్షం ముత్యాల పర్వతాలు సుర్వి.యాదయ్య గ్రామపంచాయతీ సిబ్బంది ముత్యాల .సాయిలు నోముల యాదయ్య చిప్పలపల్లి. పద్మ నోముల లలిత పాల్గొన్నారు

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీఎస్పీ, సిఐటియు, ప్రజాసంఘాల నాయకుల మద్దతు

- **ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సంస్థ రాష్ట్ర వికాస ఇచ్చిన పిలుపుమేరకు**




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 24:** రంగా రెడ్డి జిల్లా షాద్నగర్ ఆర్టీసీ డిపోలో కార్మికులు చేస్తున్న సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెకు మద్దతుగా బహుజన సమాజ్ పార్టీ సిఐటి వివిధ ప్రజా సంఘాల నాయకులు బస్టాండ్ కు తరలివచ్చి సంఘీభావం తెలిపారు. అనంతరం నల్లబార్జీలు ధరించిన కార్మికులు ఆత్మహత్యకు పాల్పడిన డ్రైవర్ శంకర్ గౌడ్ చిత్రపటంతో బస్టాండ్ నుంచి పరిగి రోడ్డు మీదుగా షాద్నగర్ పట్టణం ముఖ్య కూడలి వరకు వరకు ర్యాలీ నిర్వహించారుముఖ్య కూడలిలో మానవహారం ఏర్పడి ధర్నా రాసారోకు నిరసన చేపట్టారు. ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినదించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఘన సన్మానం.. రంగారెడ్డి ఆర్యవైశ్య మహాసభ అభినందనలు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 24:** షాద్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్‌ను రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతిని అధికారికంగా ప్రకటించిన సందర్భంగా, మహాసభ తరపున కృతజ్ఞతలు తెలిపారు.గందె సురేష్ మాట్లాడుతూ, "వాసవి మాత జయంతి అధికారిక పండుగగా మారాలనే మా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి జీవో వెలువడటానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు ఆర్యవైశ్య సమాజం రుణపడి ఉంది" అని పేర్కొన్నారు.పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు: ఈ కార్యక్రమంలో జిల్లా మహాసభ ముఖ్య నేతలు, షాద్‌నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెద్దగా పాల్గొని, పూలమాలలు, శాలువాలతో ఎమ్మెల్యేను సత్కరించారు.సన్మానం స్వీకరించిన ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, "ఆర్యవైశ్యుల అభివృద్ధి, సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. వాసవి మాత జయంతి అధికారికంగా జరగడం సమాజానికి గర్వకారణం" అని తెలిపారు.

## నూతన కరెంట్ పోల్స్&వైరులను ప్రారంభించిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ - శ్రీను నాయక్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చెరువు ముందరి తండ గ్రామపంచాయతీ పరిధి కునుసొత్ తండ లో కాంట్రాక్ట్ బేసిక్ లో నూతనంగా కరెంట్ పోల్స్, వైర్లను చుట్టూ ఏడు తండా, తండాలలో సర్వీసు చేయడం జరుగుతుంది.ఇందులో భాగంగా చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ - శ్రీను నాయక్, ప్రారంభించారు.ఉప సర్పంచ్ మూడు మంగమ్మ - రాజేందర్ వార్డ్ మెంబర్ పాలిత్య శంకర్ నాయక్, తండావాసులు మూడు హరిలాల్ నాయక్, మూడు జాన్య, రాంబాబు, వీరన్న,బొడ బికు,తిరుమల్, నరేష్, రంగమ్మా, ఈరమ్మ, లక్ష్మి, హోంజరి ,సుధాకర్ తదితరులు ఉన్నారు.

## రేగడి చిలకమర్రి గ్రామంలో బోరు పనులు ప్రారంభించిన సర్పంచ్ మరియు మండల నాయకులు


- **సొంత నిధులతో బోరు మంజూరు చేయించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/కొందుర్గు, ఏప్రిల్ 24:** కొందుర్గు మండలంలోని రేగడి చిలకమర్రి సర్పంచ్ మరియు గ్రామ ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో బోరును మంజూరు చేశారు.ఈ సందర్భంగా ఈరోజు ఉదయం రేగడి చిలకమర్రి గ్రామ సర్పంచ్ శ్వేత శివకుమార్ రెడ్డి డిప్యూటీ సర్పంచ్ నందులాల్, మరియు స్థానిక మండల నాయకుల సమక్షంలో బోరు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, ఉమేంత్యాల సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,ఉత్తరసిపల్లి సర్పంచ్ గీత నందు, మహదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,రేగడిచిల్కమరి మాజీ సర్పంచ్ బుచ్చయ్య, అయోధ్యాపూర్ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్,డిప్యూటీ సర్పంచ్ హలీం ,గోనె నర్సింహా రెడ్డి గ్రామ, వార్డ్ సభ్యులు,మాజీ సర్పంచ్ శ్రీ బుచ్చయ్య గారు,మాజీ ఉప సర్పంచ్ కుమార్, అలాగే బుచ్చంగారి మల్లారెడ్డి, కోవూరు వెంకట్ రెడ్డి, గడ్డమీది లక్ష్మయ్య, బుగ్గరాములు, నరసింహా రెడ్డి గారు, హరీశ్వర్ రెడ్డి, గోనె వీరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగిళ్ల బాలయ్య, గోనె సుదర్శన్ రెడ్డి, జైశింహా రెడ్డి, కిరణ్, హరీశ్వరెడ్డి గారు శ్రీనివాస్, మరియు గ్రామ పెద్దలు, సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కమిటీలతో కాలయాపన చేయకుండా ఆర్టీసీ కార్మికుల సమస్యను రాష్ట ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

**ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన బిజెపి సీనియర్ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 24:** ఆర్టీసీ కార్మికుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బిజెపి సీనియర్ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్న సందర్భంగా షాద్ నగర్ బస్ స్టాండ్ లోని ఆర్టీసీ కార్మికులను కలిసి వారికి మద్దతుగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సంఘీభావం తెలపడం జరిగింది. వారు ఇరువురు మాట్లాడుతూ కమిటీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఆర్టీసీ కార్మికుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చి ఆర్టీసీ కార్మికులను ఆధుకోవాలని అన్నారు.ఆర్టీసీ కార్మికులు అధైర్య పడకుండా ఎవరుకూడ తొందరపాటు నిర్ణయాలు తీసుకుని ఆత్మ అత్యలు చేసుకోకూడదు. ఉద్యమాల ద్వారా సమస్యను పరిష్కరించుకుందాం అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలనే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు ఎల్లప్పుడు బిజెపి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కక్కునూరి వెంకటేష్ గుప్త, కౌన్సిలర్ ప్యాట అశోక్, అప్పోజు విజయ్ బాస్కర్, శ్రీనివాస్ చారి, మల్ చలం మురళీ, మఠం ఋషికేష్, ఇస్నాతి గంగాధర్, అనిల్ కుమార్ గౌడ్, సుదీర్ పటేల్, గణేష్ నాయక్, శ్రావణ్, క్యాత్రమోని రమేష్, చెవుల బాస్కర్ మరియు ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



